# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 31 | శుక్రవారం, 13 సెప్టెంబర్, 2024 | పేజీలు 05 | వేల రూ: 04/-



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954


# పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్



- కౌశిక్ రెడ్డి కామెంట్లపై కేసీఆర్ కుటుంబం క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఢిల్లీ పర్యటనలో భాగంగా మీడియాతో సీఎం చిట్ చాట్
- హైకోర్టు ఏ ఆర్డర్స్ ఇచ్చిన మాకే మేలు
- రేవంత్ రెడ్డి

3లో

తెలంగాణలో ప్రస్తుతం పీఏసీ ఛైర్మన్ పదవి అగ్గిరాజేస్తోంది. ఈ విషయంపై పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్యలో సవాళ్లతో మొదలైన వివాదం.. ఈరోజు దాడి వరకు వెళ్లింది. అయితే.. ఈ విషయంపై ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. బతకడానికి వచ్చిన వాళ్లని కౌశిక్ రెడ్డి అన్నందుకు కేసీఆర్ కుటుంబం క్షమాపణలు చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అస్తమయం..

- అంత్యక్రియలు లేవు
- భౌతిక కాయం మెడికల్ కాలేజీకి..
- సీఎం రేవంత్ రెడ్డి సంతాపం



## పిక్నిక్ స్పాట్‌లో ఇద్దరు ఆర్మీ అధికారులపై దాడి.. ఒక స్నేహితురాలిపై రేప్




## మమతా బెనర్జీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానన్నారా?



## నీ ఆశయాల సాధన కోసం కంకణబద్ధులవుతాం కామ్రేడ్

- మీ మరణం వామపక్షాలకే కాదు.. యావత్ దేశానికే తీరని లోటు
- అమర్‌రహే సీతారాం ఏచూరి
- కమ్యూనిస్టు యోధుడికి సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ ఘన నివాళి
- ఎంబీ భవన్‌లో ఏచూరి సంతాప సభ
- సీతారాం చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించిన నేతలు



## విశాఖకు మరో వందేభారత్



- ఇది విశాఖపట్నం- దుర్గ్ మధ్య నడవనుంది.
- ఈ రైలు 5 స్టేషన్లలో ఆగనుంది.
- సెప్టెంబర్ 15న ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- కేకే లైన్‌లో కోచింగ్ రైళ్ల షార్ట్ టెర్మినేషన్..
- భువనేశ్వర్ స్టేషన్‌లో రైళ్ల రీ షెడ్యూల్..

3లో

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ


- అనంతపురం జిల్లాలోని సత్యసాయి తాగునీటి సరఫరా పథం కార్మికులకు పెండింగ్ జీతాలు వచ్చేశాయి
- 536 మంది జీతాలు విడుదల
- ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బుధవారం ఉత్తర్వులిచ్చింది
- పవన్ ఆదేశాలతో రూ.30 కోట్లు విడుదల



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో కార్మికుల సమస్యకు చెక్ పడింది.. వాళ్లందరి అకౌంట్‌లలోకి డబ్బులు జమ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు బోర్డు ఏర్పాటు చేశారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు అందిస్తున్నారు. ఈ తాగునీటి సరఫరా పథకంలో పని చేసే 536 మంది కార్మికులకు 7 నెలలుగా జీతాలు అందటం లేదు.. దీంతో వారు రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. కార్మికుల సమస్య డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లింది.. వెంటనే పరిష్కారం కూడా లభించింది.

## 3 రోజుల మగ శిశువును కెనాల్ పక్కన పడేశారు..!

- ఎవరు పడేశారు?
- ఆరా తీస్తున్న పోలీసులు
- పెద్దపల్లిలో పసిపాప మృతి
- ఆస్పత్రిపై దాడి



కరీంనగర్ జిల్లా తుమ్మనపల్లిలో దారుణం వెలుగు చూసింది. గుర్తు తెలియని వ్యక్తులు మూడు రోజుల మగ శిశువును మూటలో కట్టి కెనాల్ పక్కన పడేశారు. పసికందు అరుపులతో స్థానికులు గమనించి పోలీసుల సమక్షంలో ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. హుజురాబాద్ మండలం తుమ్మలపల్లి సమీపంలోని కాకతీయ కెనాల్ పక్కన పసికందు అరుపులు స్థానికులను ఆందోళనకు గురి చేసింది.

# పోలీసుల పేరుతో సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్ కాల్స్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 12 : సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయడం లేదా ఎన్సిఆర్పీ పోర్టల్ %ఙ్ట్రజూం://ఎఎవతీఎతీఱఎ వ. ఙ్రశీజ.ఱఅ%/ లో పిర్యాదు చేయాలని,పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులమని అగంతుకుల ఏదో ఒక నెంబర్ నుంచి ఫోన్ చేయడం, మీరు లేక మీ కుటుంబ సభ్యులు ఏదో కేసులో ఇరుక్కున్నారని బెదిరించడం, డబ్బులు డిమాండ్ చేయడం, లేక సైబర్ నేరాలకు పాల్పడేందుకు వ్యక్తిగత వివరాలు అడగడం, లేదంటే నెంబర్ బ్లాక్ అవుతుందని దబాయించడం వంటి కేసులు పెరిగిపోయాయిని ఈలాంటి ఫోన్ కాల్స్ కు, గుర్తు తెలియని వ్యక్తులు చెప్పే మాటలు, ఫోన్ లకు వచ్చే మెసేజ్ లకు, లింక్ లకు స్పందించవద్దని ఎస్పీ సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకోరకంగా మోసాలకు పాల్పడుతున్నారని, ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడమే మంచిదని, ఇంటర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అజ్ఞాత వ్యక్తుల నుంచి డ్రగ్స్ పార్శిళ్ల పేరుతో ఫోన్ కాల్స్ కానీ, ఐవీఆర్ కాల్స్ వస్తే వాటికి అసలే స్పందించ వద్దన్నారు. వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని, డ్రగ్స్ కేసు అని, ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు.

### తీసుకోవలసిన జాగ్రత్తలు....

మీకు లాటరి, లోన్ వచ్చిందని, కాల్ గాని మెసేజ్ గాని వచ్చిందా ఆశపడకండి, అనుమానించండి. వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయడం లేదా ఎన్సిఆర్పీ. పోర్టల్ **https://cybercrime.gov.in** లో ఫిర్యాదు చెయ్యండి చైన్ మార్కెటింగ్(గొలుసుకట్టు) మోసాలు ,ఏదైనా కంపెనీ పేరుతో ముందుగా మీరు కొంత డబ్బు కట్టి జాయిన్ అవ్వండి ఆ తరువాత అందులో మరో ముగ్గురిని జాయిన్ చేయిస్తే మీకు లైఫ్ లాంగ్ ఇన్ కామ్ ఉంటుందని చెప్పి మోసం చేస్తారు.అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యకండి, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, మీకు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి, మిమ్మల్ని బెదిరించి డబ్బులు లాగేస్తారు.వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మకండి.తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారు.మీకు ఉద్యోగం ఇస్తాం అంటూ మెసేజెస్ చేసి, మిమ్మల్ని డబ్బులు కట్టమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించండి.ఇంస్టాగ్రామ్ లో మీకు తెలిసిన వ్యక్తి ఫోటో వుండి మిమ్మల్ని డబ్బులు పంపమని అడుగుతున్నాడా మరి ఆ మెసేజి మీకు తెలిసిన వ్యక్తే పంపాడా? తెలుసుకోండి, మోసపోకండి.సోషల్ మీడియా లో ప్రకటనలు చూసి పెట్టుబడి పెట్టకండి, కొంచెం ఆగి ఆలోచించండి, అది సైబర్ మోసం కూడా కావచ్చు. మీ ప్రమేయం లేకుండా మీకు ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పకండి. అది సైబర్ నేరగాళ్ల ఎత్తుగడ అయివుండవచ్చు.

# 22న రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**– సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు**



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 12 : సౌత్ సెంట్రల్ రైల్వే లో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల అమలు చేయాలని బోనస్ చెల్లిం చాలని మరియు అన్ని రకాల కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 22 న హైదరాబాదులో జరుగు రాష్ట్ర సదస్సులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి, తెలంగాణ ఆల్ అమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ రైల్వే స్టేషన్ లో తెలంగాణ రైల్వే క్యాజువల్ , కాంట్రాక్ట్, ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు పిలుపుమేరకు కార్మికుల సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనాలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, బోనస్ ప్రసుతి సెలవులు, సాంఘిక భద్రత సౌకర్యాలు కల్పించాలని కోరారు. కాంట్రాక్టర్లు మారిన కార్మికులందరినీ కొనసాగించాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ట్రాక్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ కార్మికులకు స్కిల్ వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ ఇవ్వాలని, పార్సెల్ హమాలీలను రైల్వే కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం కోసం సెప్టెంబర్ 22 శుక్రవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సర్వే కార్య క్రమంలో రైల్వే స్విపింగ్ కార్మికులు సముద్రాల యాదమ్మ, సైదమ్మ, కొమ్ము కోటేశ్వరి, సైదులు, నాగలక్ష్మి ,పార్సెల్ కార్మికులు బి రవి, భాస్కర్, ప్రభాకర్,రాజా, శారద, కాంట్రాక్ట్ ఎలక్ట్రిషన్ కార్మికులు బి అజయ్, కే సాయికుమార్, ఎన్ వీరబాబు , కే శివకుమార్ , గార్డెన్ వర్క్ సోమనబోయిన పద్మ, తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**– ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పీ ఉమామహేశ్వరరావు**
**– ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు బేష్**





జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 12 : ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని డిఎస్పి ఉమామహేశ్వర్ సూచించారు. గురువారం వార్షిక తనిఖీలో భాగంగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఇక్కడికి వచ్చానని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ0లో 5ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటాను తనిఖీ చేశారు. రిసెప్షన్ ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. రికార్డుల ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.

రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడు తూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండా లని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ అనిల్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణపతిని దర్శించుకున్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 12 : తిరుమలగిరి సాగర్ మండలం గోడుమడక గ్రామంలో గ్రామస్థుల ఆహ్వాన మేరకు గణపతిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి గణేష్ ని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూడిద కొండల్ యాదవ్, పాండు యాదవ్, అయోధ్య యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, మేకల కొండల్ యాదవ్,గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల పక్కనే ఉన్న కోళ్ల ఫామ్ ను తొలగించాలి

**– ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**
**– పట్టించుకోని అధికారులు పాలకులు**



నల్గొండ ప్రతినిధి /మనవెలుగు దినపత్రిక/ సెప్టెంబర్ 12 భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ.. దేవరకొండ ఆదర్శ పాఠశాలలో సుమారుగా 540 మంది విద్యార్థులు దుర్వాసనతో అనారోగ్యం పాలవుతున్నారని విద్యార్థిని విద్యార్థులు చదువుకున్నటువంటి పాఠశాలలో పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో స్థలం యొక్క యజమానులు కోళ్ల ఫారం ఏర్పాటు చేసి ఉంచడం జరిగింది.దీనివల్ల విద్యార్థులు దుర్వావాస నతోటి విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యం పాలై వాంతు లు,విరోచనాల గురవుతున్నారని అన్నారు కేవలం ఒక్క ఆదర్శ పాఠశాల విద్యార్థులే కాకుండా పక్కనే ఉన్నటువంటి ట్రైబల్ వెల్ఫేర్ అదే విధంగా కేజీబీవీ వర్షాల విద్యార్థులు కూడా ఈ సమస్యతోటి ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు.తక్షణమే కోళ్ల ఫామ్ను తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సంతోష్, అర్జున్, మైథిలి, శివాని,భాగ్య, పల్లవి,శ్రావణి,శివాని,శిరీష, సంగీత, వెన్నెల,శ్రావణి, శ్రీవాణి, మేఘన, మౌనిక, అనూష, తదిత రులు విద్యార్థులు పాల్గొన్నారు

# పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం

**– టీపెన్షనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య**



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 12 : పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టీ ఎన్జీవోల సంఘ భవన్ లో టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశంలో మాట్లాడుతూ ..పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం టీ ఉద్యోగుల జేఏసీ అనుబంధ సంఘంగా కలిసికట్టుగా ఉద్యమిస్తామన్నారు.గత ప్రభుత్వం ఉద్యోగుల, పెన్షనర్ల స్నేహపూర్వక ప్రభుత్వమని చెప్పుకొని ఉద్యోగుల,పెన్షనర్లసంఘాలను నిర్వీర్యం చేయాలని చూసిందని, కేవలం పెన్షన్ పైనే జీవిస్తున్న పెన్షనర్లకు సైతం ప్రతి నెలా పెన్షన్ సకాలంలో ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడ్డామన్నారు.కొత్త ప్రభుత్వం ఒకటో తేదేనే పెన్షన్లు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఐదు పెండింగ్ డి.ఏ.లు,పీ.ఆర్.సీ.ఫిట్మెంట్ 51 శాతం ఇవ్వాలని, కమ్యూ టేషన్ 15 సంవత్సరంల నుంచి 12 సంవత్సరంలకు కుదించాలని,అన్ని కార్పోరేట్ అసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని, మార్కెటింగ్, దేవాదాయ, గ్రంధాలయ ,అటామనస్ బాడీ పెన్షనర్లకు ఈ.హెచ్. ఎస్.సౌకర్యాలు కల్పించాలని,పెన్షనర్లకు ప్రత్యేక డైరెక్టరేట్ తదితర సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం,పాత పెన్షన్ పునరుద్ధరణకు,పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.ఈ మేరకు పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అధ్యక్షతన జిల్లా, మండల కమిటీలు తీర్మానాల ను ఏకగ్రీవముగా ఆమో దించారు. సమావేశంలో టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు యాకూబ్,దేవేందర్ రావు,నారాయణ,ఉప్పుగళ్ల మురళీధర్,కరుణ,విజయ లక్ష్మి మండల సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి పై దాడిని ఖండించిన మాజీ మంత్రి కొప్పుల



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 12 : పాడి కౌశిక్ రెడ్డి పై దాడి ముఖ్యమంత్రి కనుసన్నలోనే జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇది పూర్తిగా అప్రజా స్వామిక చర్య ఇది పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్రోహ చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో రౌడీ పాలన సాగుతుందన్నారు. అరికపూడి గాంధీ స్వయంగా కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరాడని, ఇవన్నీ పదవి కోసం నాటకాలు ఆడుతున్నాడు. దేశ చరిత్రలో పీఏసీ చైర్మన్ పదవి ప్రతిపక్షాలకు ఇవ్వాలి కాని ఈ అనవాయితీ తుంగలో తొక్కి ఒక కొత్త నీతి మాలిన రాజకీయానికి తెరలేపిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. గత 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో ఈ పిఏసి చైర్మన్ పదవిని ప్రతిపక్షాని కేటాయించారని గుర్తుచేశారు.

# సీతారాం ఏచూరి మృతి చెందడం పట్ల బోయినపల్లి వినోద్ దిగ్భ్రాంతి




కరీంనగర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 12 : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి చెందడం పట్ల మాజీ ఎం.పీ. బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీతారం ఏచూరి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని , సంతాపాన్ని తెలిపారు. నాలుగు దశాబ్దాల కాలం నుంచి సీతారాంతో వ్యక్తిగత పరిచయం ఉందని, గత ఏడాది వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో సీథారాంతో కలిసి పాల్గొన్నట్లు వినోద్ కుమార్ పేర్కొన్నారు.బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో కలిసి పలుమార్లు సేతారాంతో భేటీ అయినట్లు వినోద్ కుమార్ తెలిపారు. సీతారం ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని, సీతారం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు అని వినోద్ కుమార్ అన్నారు.

# నీ ఆశయాల సాధన కోసం కంకణబద్ధులవుతాం కామ్రేడ్..

నీ ఆశయాల సాధన కోసం కంకణబద్ధులవుతాం కామ్రేడ్, అదే మా ఆశయం, లక్ష్యం అంటూ సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి పార్టీ రాష్ట్ర కమిటీ ఘన నివాళులర్పించింది. ఆయన మరణం సీపీఐ(ఎం), వామపక్షాలకేకాదు, యావత్ దేశానికే తీరని లోటని సంతాపం వెలిబుచ్చింది. గొప్ప సైద్ధాంతిక నిబద్ధతగల నేత, మార్క్సిస్టు మేధావి, ఉత్తమ పార్లమెంటేరియన్, సామాజిక, ఆర్థిక, రాజకీయాంశాలపై అనర్గళంగా మాట్లాడిగలిగిన ఏచూరి కన్నుమూయటం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. దేశం అత్యంత సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ఆయన మరణంతో పెద్ద దిక్కును కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేసింది. అనారోగ్యంతో ఢిల్లీలో కన్నుమూసిన సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభను గురువారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో నిర్వహించారు. ఆ పార్టీ సిటీ సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చెరుపల్లి సీతారాములు, జి.నాగయ్య, జూలకంటి రంగారెడ్డితోపాటు పలు ప్రజా సంఘాలకు చెందిన నేతలు, కార్యకర్తలు పాల్గొని ఏచూరికి ఘన నివాళులర్పించారు. తొలుత ఏచూరి చిత్రపటానికి వీరయ్య, చెరుపల్లి, నాగయ్య, జూలకంటి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని వెలిబుచ్చుతూ రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ%ొ%ఏచూరి ఇక లేరన్న వార్తను జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నైలో పుట్టి, హైదరాబాద్‌లో పాఠశాల విద్యనభ్యసించి, ఢిల్లీ జేఎన్‌యూలో విద్యార్థి నేతగా ఎదిగిన ఆయన%ొ% ఎమర్జెన్సీ సమయంలో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీనే ప్రత్యక్షంగా ఎదుర్కొన్నారని తెలిపారు. ఆ సమయంలో ఆయన జైలు జీవితం గడిపారని చెప్పారు. 1974లో ఎస్ ఎఫ్ ఐలో చేరిన ఏచూరి, 50 ఏండ్ల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు దశ, దిశ, నిర్దేశం చేశారని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీ సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేస్తూ అండగా నిలిచారని గుర్తు చేశారు. అంతకుముందు విద్యుత్ పోరాటం, భూ పోరాటాల సందర్భంగా ఆయన విలువైన సూచనలు, సలహాలనిచ్చారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పోరాటం సందర్భంగా అండగా నిలబడ్డారని అన్నారు. ఏచూరి చూపిన బాటలో పయనించటం ద్వారా ఆయన ఆశయాల సాధనకు ప్రతినబూనాలని వీరయ్య ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాగయ్య మాట్లాడుతూ%ొ% పార్టీలకు అతీతంగా అందరూ అభిమానించే గొప్ప నేత సీతారాం ఏచూరి అని కొనియాడారు. పాలకుల విధానాలను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ వాటిని పార్లమెంటు లోపలా, బయటా తూర్పారబట్టిన నేత అని నివాళులర్పించారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాశ్మీర్ జఠిలమైన సమస్యల్లో చిక్కుకున్నప్పుడు వాటిని ఎదుర్కొని ఆ రాష్ట్రంలో అడుగుపెట్టిన ధీశాలి.. ఏచూరి అని తెలిపారు. చెరుపల్లి మాట్లాడుతూ%ొ% దేశ రాజకీయాల్లో ఏచూరి సుదీర్ఘకాలంపాటు కీలక, క్రియాశీలక పాత్రను పోషించారని గుర్తు చేశారు. తాను డీవైఎఫ్ ఐలో ఉన్నప్పుడు ఆంధ్రా యూనివర్సిటీలో ఆయన చేసిన ప్రసంగం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని అన్నారు. కేంద్రకమిటీ సమావేశాలకు వెళ్లినప్పుడల్లా తెలుగువాడైన ఏచూరిని చూసి తమకు పెద్ద దిక్కు ఉందని అనుకునేవారనీ, ఇప్పుడా అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

బీజేపీకి వ్యతిరేకంగా ఇండియా వేదికను ఏర్పాటు చేయటంలోను, దాన్ని నిలబెట్టటంలోను, ముందుకు నడిపించటంలోనూ ఆయన పాత్ర మరువలేనిదని చెప్పారు. జూలకంటి మాట్లాడుతూ ఏచూరితో తనకున్న బంధాన్ని, అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన త్వరలోనే కోలుకుని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అవుతారని భావించామని అన్నారు. కానీ అందుకు భిన్నంగా ఏచూరి మరణ వార్తను వినాల్సి రావటం కలచి వేసిందని వాపోయారు. పార్టీ కార్యకర్తలు, నాయకులను ఆప్యాయంగా, పేరు పెట్టి పిలిచే ఆయన లేకపోవటం దిగ్భ్రాంతికరమని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీ సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు మా భుజాల మీద తుపాకీ పెట్టి కాల్చొద్దంటూ ఆయన పార్లమెంటులో వ్యాఖ్యానించటం ద్వారా వాటిని ఎదుర్కొనేందుకు మార్గదర్శనం చేశారని వివరించారు. వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల మధ్య అనేక భిన్నాభిప్రాయాలున్నా వాటిని ఒప్పించి, మెప్పించి ఒకే వేదిక మీదికి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినప్పుడు అక్కడ పరిస్థితిని చక్కదిద్దేందుకు వీలుగా ఆ దేశ వామపక్షాల ఆహ్వానం మేరకు ఏచూరి అక్కడికి వెళ్లారని గుర్తు చేశారు. అంతటి కమ్యూనిస్టు మేధావి అయిన సీతారాం మరణం దేశానికి తీరని లోటని ఆయన నివాళులర్పించారు.

# సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అస్తమయం..

సీపీఎం ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు సీతారాం ఏచూరి కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన శ్వాస కోశ సమస్యలతో బాధపడుతూ ఢిల్లీలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 72 ఏళ్లు. తీవ్ర శ్వాసకోవ ఇన్ఫెక్షన్‌తో ఏచూరిని కొద్ది రోజుల క్రితం ఎయిమ్స్‌లో చేర్చారు. అక్కడ ఆయన కృత్రిమ శ్వాసను అందించారు. ఆయకు బహుళ విభాగాల డాక్టర్ల బృందం చికిత్సను అందించింది. ఆయన మృతదేహాన్ని వైద్య పరిశోధనలు, బోధన అంశాల నిమిత్తం ఎయిమ్స్‌కు అప్పగించనున్నట్టు కుటుంబ సభ్యులు ప్రకటించారు. సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ప్రకాశ్ కారత్ నుంచి ఏచూరి 2015లో విశాఖ పట్నంలో జరిగిన సీపీఎం మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. వీపీసింగ్ నాయకత్వంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ ఏర్పాటులో అనంతరం, యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన నాటి సీపీఎం ప్రధాన కార్యదర్శి హరికిషన్ సింగ్ సుర్జీత్ మార్గదర్శకత్వంలో ఏచూరి అంచెలంచెలుగా ఎదిగి.. పార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ నాయకత్వంలో యూపీఏ తొలి ప్రభుత్వ ఏర్పాటులోనూ, ఆ ప్రభుత్వ విధానాల రూపకల్పనలోనూ ఏచూరి కృషి చేశారు. అయితే.. నాటి ప్రకాశ్ కారత్ నేతృత్వంలోని పార్టీ నిర్ణయం కారణంగా ప్రభుత్వానికి సీపీఎంతోపాటు వామపక్షాలు మద్దతు ఉపసంహరించాయి. 1974లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)లో చేరిన సీతారాం ఏచూరి.. మరుసటి ఏడాదే సీపీఎం సభ్యత్వాన్ని పొందారు. ఎమర్జెన్సీ సమయంలో కొద్ది నెలలు అరెస్టయ్యారు. సీతారాం ఏచూరి విద్యాభ్యాసం మొత్తం ఢిల్లీలోనే సాగింది. ఢిల్లీ ఎస్టేట్ స్కూల్‌లో పాఠశాల విద్యనభ్యసించిన ఏచూరి.. సీబీఎస్ఈ పరీక్షలో నేషనల్ లెవల్‌లో ఫస్ట్ ర్యాంక్ పొందారు. తదుపరి సెయింట్ స్టీఫెన్ కాలేజీలో బీఏ (ఆనర్స్) ఆర్థిక శాస్త్రం, జేఎన్‌యూలో ఆర్థిక శాస్త్రంలో పట్టాపొందారు. రెండింటిలోనూ ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యారు. జేఎన్‌యూలో పీహెచ్‌డీలో చేరినా.. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టవడంతో దానిని పూర్తి చేయలేకపోయారు. దేశంలో ఎమర్జెన్సీ ఎత్తేసిన తర్వాత వరుసగా మూడు పర్యాయాలు ఆయన జేఎన్‌యూ విద్యార్థి సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1978లో ఎస్ఎఫ్ఐ జాయింట్ సెక్రటరీగా, ఆ తర్వాత ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. అక్కడి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ సీపీఎం ప్రధాన కార్యదర్శి బాధ్యతలు స్వీకరించారు. 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఏచూరి.. ఎన్నో ముఖ్యమైన సమస్యలను సభ దృష్టికి తీసుకురావడంతోపాటు.. వాటిపై కీలక చర్చల్లో పాల్గొన్నారు. 2015 మార్చి 3వ తేదీన ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో పాల్గొన్న ఏచూరి.. దానికి సవరణలు ప్రతిపాదించారు. ఓటింగ్‌లో ఆయన సవరణ ప్రతిపాదన గెలుపొందింది. ఇలా జరగడం రాజ్యసభ చరిత్రలోనే అది నాలుగోసారి. ఏచూరి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు కూడా పొందారు. నాటి మద్రాస్‌లో స్థిరపడిన తెలుగు కుటుంబంలో సర్వేశ్వర సోమయాజి, కల్పకం దంపతులకు 1952లో సీతారాం ఏచూరి జన్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ సీఎస్‌గా పనిచేసిన మోహన్ కందాకు సీతారాం ఏచూరి మేనల్లుడు. మోహన్ కందా సోదరి.. ఏచూరి తల్లి కల్పకం. ఆమె ప్రముఖ సంఘ సంస్కర్త దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ శిష్యురాలు. ఏచూరి భార్య సీమా చిస్తీ వైర్ సంపాదకురాలిగా పనిచేస్తున్నారు. అంతకు ముందు ఆమె బీబీసీ హిందీ సర్వీసెస్ ఢిల్లీ ఎడిటర్‌గా ఉన్నారు. ఢిల్లీలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రెసిడెంట్ ఎడిటర్‌గా కూడా ఆమె పనిచేశారు. తమ కుటుంబానికి ఆర్థిక ఆధారం చిస్తీయేనని గతంలో ఒక ఇంటర్వ్యూలో ఏచూరి చెప్పారు. అంతకు ముందు వీణా మజుందార్ కుమార్తె ఇంద్రాణి మజుందార్‌ను సీతారాం ఏచూరి వివాహం చేసుకున్నారు. వారిద్దరికీ ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుమార్తె అఖిల ఏచూరి యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బరోలో హిస్టరీ బోధిస్తుంటారు. ఒక కుమారుడు అశీశ్ ఏచూరి (34) కొవిడ్‌తో 2021, ఏప్రిల్ 22న చనిపోయాడు. ప్రముఖ రాజకీయవేత్త, వామపక్ష యోధుడు,సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. సీతారాం ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని అభిప్రాయపడ్డారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో అడుగుపెట్టిన ఏచూరి దాదాపు నాలుగు దశాబ్ధాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి అన్నారు. రాజ్య సభ ఎంపీగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఆయన దేశంలో అందరికీ సుపరిచితుడయ్యారని.. ఆయన లేని లోటు పూడ్చలేనిదని అన్నారు.

# పిక్నిక్ స్పాట్‌లో ఇద్దరు ఆర్మీ అధికారులపై దాడి.. ఒక స్నేహితురాలిపై రేప్

మధ్యప్రదేశ్‌లో దారుణం జరిగింది. ఇద్దరు యవ ఆర్మీ అధికారులు తమ స్నేహితురాళ్లతో కలిసి మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లా మహు మండలేశ్వర్ ప్రాంతానికి పిక్నిక్‌కు వెళ్లారు. ఇద్దరు ఆర్మీ అధికారులపై దాడి చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.. వారి స్నేహితురాళ్లలో ఒకరిపై లైంగిక దాడికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. 23, 24 ఏళ్ల వయసున్న ఇద్దరు ఆర్మీ అధికారులు మహు కంటోన్మెంట్ టౌన్‌లోని ఇన్‌ఫాంట్రీ స్కూల్‌లో యంగ్ ఆఫీసర్స్ (వైవో) కోర్సు చేస్తున్నారని బడ్‌గొండ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ లోకేంద్ర సింగ్ హిరోర్ చెప్పారు. మంగళవారం తమ ఇద్దరు స్నేహితురాళ్లతో కలిసి పిక్నిక్‌కు వెళ్లారని ఆయన తెలిపారు. బుధవారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఆరేడు మంది వ్యక్తులు మహు మండలేశ్వర్ రోడ్డుపై పిక్నిక్ స్పాట్ వద్దకు వచ్చి, కారులో కూర్చొన్న ఆర్మీ అధికారి, అతడి స్నేహితురాలిని చితకబాదారు. మరో అధికారి, అతని స్నేహితురాలు కొండపైన ఉన్నారు. ఏదో గొడవ జరుగుతున్నదని వారు కిందికి వచ్చారు. ఆ సమయంలో అతడిపైనా దాడి చేసిన దుండగులు.. పది లక్షలు డిమాండ్ చేశారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్న ఒక ఆర్మీ అధికారి తన ఉన్నతాధికారులకు విషయాన్ని చేరవేశారు. వారు వెంటనే పోలీసులను అప్రమత్తం చేశారు.

అయితే.. వారు వచ్చేసరికే ఆగంతకులు అక్కడి నుంచి పరారయ్యారు. కారులో జంటపై తుపాకి గురిపెట్టి దాడి చేసిన ఆగంతకులు.. కారులోనే వారిని నిర్బంధించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడికి గురైన ఆర్మీ అధికారులు, వారి స్నేహితురాళ్లను మహు సివిల్ హాస్పిటల్‌కు తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇద్దరు స్నేహితురాళ్లలో ఒకరిపై లైంగిక దాడి జరిగినట్టు వైద్యులు గుర్తించారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 70 (గ్యాంగ్ రేప్), 310 (2) (దోపిడీ), 308 (2) (బలవంతపు డబ్బు వసూళు ), 115 (2) (ఉద్దేశపూర్వకంగా గాయపర్చడం) సెక్షన్ల కింద, ఆయుధాల చట్టం కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ ఘటనలో ఇప్పటి వరకూ ఏడుగురు అనుమానితులను గుర్తించామని, వారిలో ఇద్దరిని అరెస్టు చేశామని అడిషినల్ ఎస్పీ రూపేశ్ ద్వివేది మీడియాకు తెలిపారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో కార్మికుల సమస్యకు చెక్ పడింది.. వాళ్లందరి అకౌంట్‌లలోకి డబ్బులు జమ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు బోర్డు ఏర్పాటు చేశారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు అందిస్తున్నారు. ఈ తాగునీటి సరఫరా పథకంలో పని చేసే 536 మంది కార్మికులకు 7 నెలలుగా జీతాలు అందటం లేదు.. దీంతో వారు రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. కార్మికుల సమస్య డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లింది.. వెంటనే పరిష్కారం కూడా లభించింది. 536 మంది కార్మికుల ఏడు నెలల జీతాలు బకాయిలు చెల్లింపుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆర్థిక శాఖ అధికారులతో మాట్లాడారు. వెంటనే కార్మికుల జీతాలకు సంబంధించి రూ.30 కోట్లు బడ్జెట్ విడుదల చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి బిఆర్వో ఇచ్చారు.. అనంతరం పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి జీవో కూడా విడుదల చేశారు. కార్మికుల వేతన బకాయిల సమస్యపై సత్వరమే స్పందించిన ఆర్థిక, పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులకు పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ విభాగాలు సానుకూల దృక్పథంతో పని చేసేలా దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకుధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ స్కీం ద్వారా 1341 గ్రామాల్లో, సుమారు 20 లక్షల జనాభాకు తాగు నీరు అందుతోంది. ఈ స్కీం నిర్వహణకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేసే 536 మంది కార్మికులకు ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి వేతనాలు చెల్లించడం లేదు. రూ.30 కోట్ల మేర పెండింగ్ వేతనాలు నిలిచిపోయాయి. దీంతో కార్మికులు ధర్నాకు దిగారు.. విధులకి దూరంగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ దృష్టికి రాగానే గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ అధికారులను ఆరా తీశారు.. ఆర్థికశాఖ అధికారులతో మాట్లాడి జీతాలను క్లియర్ చేయించారు. కొంతకాలంగా జీతం, పీఎఫ్, ఈఎస్ఐ బకాయిల కోసం శ్రీసత్యసాయి తాగునీటి సరఫరా కార్మికులు ధర్నాకు దిగారు. వీరంతా నిరసన కార్యక్రమాలు చేపట్టారు.. ప్లేట్లు, గరిట, వంట సామగ్రితో చప్పుడు చేసుకుంటూ ప్రదర్శన చేశారు. తమ వేతన బకాయిల్ని చెల్లించాలని వారు కోరారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు విన్నవించారు. ఈ విషయం పవన్ కళ్యాణ్‌కు తెలియడంతో వెంటనే సమస్య పరిష్కారం అయ్యింది. కార్మికులు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. మొత్తం మీద పవన్ కళ్యాణ్ కార్మికుల సమస్య తెలిసిన వెంటనే స్పందించి.. ఒక్కమాటతో పరిష్కరించారు.

# పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణమాలు చోటుచేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. పార్టీ మారిన ప్రజాప్రతినిధుల అంశం ఇప్పుడు రాష్ట్రంలో అగ్గి రాజేస్తోంది. కాగా.. ఈ అంశంపై నాలుగు నెలల్లో శాసనసభ స్పీకర్ చర్యలు తీసుకుని.. నివేదిక ఇవ్వాలని హైకోర్టు కూడా తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. కాగా.. ఇదే విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఫిరాయింపుల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు చట్టం కఠినంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఫిరాయింపు చట్టం కఠినంగా ఉంటే.. తమ ప్రభుత్వానికి ఢోకా లేదన్నారు. తమ సంఖ్యా బలం 65గా ఉందని చెప్పుకొచ్చారు. ఎవరూ పార్టీ మారకపోవటం తమకే మేలని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తమ ప్రభుత్వాన్ని మూడు నెలల్లో కూల్చేస్తామంటూ సవాళ్లు చేశారని.. అందుకే ఫిరాయింపులు మొదలయ్యాయని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఫిరాయింపుల చట్టం కఠినంగా ఉంటే ఆ పరిస్థితి రాదని అభిప్రాయపడ్డారు రేవంత్ రెడ్డి. కాగా.. పార్టీ ఫిరాయించిన నేతలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును ఇంకా అధ్యాయనం చేయలేదని.. దానిపై ఇప్పుడే స్పందించలేనని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఎవరి కోసం ప్రత్యేక రాజ్యాంగం ఉండదని.. ఫిరాయింపులపై ఏ ఆదేశాలు వచ్చినా అది కాంగ్రెస్ ప్రభుత్వ స్థిరత్వానికి మంచిదేనని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు మైండ్ గేమ్ ఆడుతున్నారన్నారు. పీఏసీ బాధ్యతలు ప్రతిపక్షానికే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అసెంబ్లీ చివరి రోజున బీఆర్ఎస్ సభ్యుల సంఖ్యను ప్రకటించారని.. మరి అప్పుడు బీఆర్ఎస్ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం తెలంగాణలో అగ్గి రాజేస్తోన్న.. పీఏసీ ఛైర్మన్ అంశంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో.. 2019 నుంచి అక్బరుద్దీన్ ఒవైసీనే పీఏసీ ఛైర్మన్‌గా ఎలా ఉంటారని.. కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉంటే ఎంఐఎంకు ఎలా ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో కాంగ్రెస్ కంటే అత్యధికంగా బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి ఆరుగురు ఉంటే తమ పార్టీ నుంచి నలుగురే ఉన్నారని చెప్పుకొచ్చారు. తమ వాటా నుంచి ఎంఐఎం, బీజేపీ, సీపీఐ పార్టీలకు అవకాశం కల్పించామన్నారు. 2018లో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పటికీ.. పీఏసీ ఛైర్మన్ పదవిని ఎంఐఎం పార్టీకి ఇచ్చారని వివరించారు. 2014లో బిజినెస్ అడ్వైజరీ కమిటీలో టీడీపీ నుంచి తమ పేరు, ఎర్రబెల్లి దయాకర్ రావు పేరు ప్రతిపాదిస్తే తనను రిజెక్ట్ చేశారని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి.మరోవైపు.. పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్యలో రాజుకున్న వివాదంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ, వాళ్లకు టికెట్లు ఇవ్వద్దా.. అంటూ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి మాటలపై కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలన్నారు. బ్రతకడానికి వచ్చినోళ్లు అంటూ కౌశిక్ రెడ్డి మాట్లాడటంపై కేసీఆర్ కుటుంబం క్షమాపణలు చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మమతా బెనర్జీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానన్నారా?

న్యాయం కోసం అవసరమైతే తన పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో ఇటీవల ఒక ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో నిరవధిక నిరసనకు దిగిన డాక్టర్లతో గురువారం సమావేశం జరగాల్సి ఉన్నది. బుధవారం కూడా డాక్టర్లు ఆ సమావేశానికి హాజరుకాలేదు. గురువారం కూడా తమ నిరసన కొనసాగిస్తూ సమావేశానికి రాలేదు. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ఈ సంచలన ప్రకటన చేశారు. ఆర్‌జీ కర్ ఉదంతంపై ఆందోళనలు చేస్తున్న వైద్యులతో చర్చించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మమతా బెనర్జీ తన ప్రకటనలో తెలిపారు. 'చాలా మంది వైద్యులు సమావేశం పట్ల ఆసక్తితో ఉన్నారని నాకు తెలుసు. కానీ కొద్ది మంది మాత్రం చర్చల్లో ప్రతిష్టంభన కోరుకుంటున్నారని మాకు తెలిసింది' అని ఆమె తన ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఆందోళనలు రాజకీయ ఉద్దేశాలతో కూడుకున్నవని మమతా బెనర్జీ ఆరోపించారు. వీటి వెనుక వామక్షాలు ఉన్నాయని విమర్శించారు. అయితే.. ఈ విషయంలో ఆమె ఎలాంటి ఇతర వ్యాఖ్యలు చేయలేదు. 'సాధారణ ప్రజలకు న్యాయం జరుగుతుందంటే అవసరమైతే నా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నాను. కానీ.. వారికి న్యాయం అవసరం లేదు. వాళ్లకు కుర్చీ మాత్రమే కావాలి' అని మమత తన ప్రకటనలో పేర్కొన్నారు. వరుసగా మూడో రోజు కూడా చర్చలు సాగకపోవడంతో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఆందోళన చేస్తున్న వైద్యులకు మధ్య ప్రతిష్టంభన నెలకొన్నది. ఆందోళన చేస్తున్న డాక్టర్లను కలుసుకునేందుకు తాను సచివాలయంలో రెండు గంటల పాటు ఎదురు చూశానని, కానీ వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదని మమత తెలిపారు. సమావేశంలో పాల్గొనేందుకు ఆందోళన చేస్తున్న డాక్టర్ల ప్రతినిధులు సచివాలయానికి వచ్చారు కానీ.. సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని డిమాండ్ చేశారు. దానికి ప్రభుత్వం అంగీకరించకపోవడంతో సమావేశాన్ని బహిష్కరించారు.

# 3 రోజుల మగ శిశువును కెనాల్ పక్కన పడేశారు..!

టుగా వెళ్ళిన రైతు చొక్కా రెడ్డి భయాందోళనకు గురై గ్రామస్థులకు, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. స్థానికులు నలుగురైదుగురు కలిసి మూటవిప్పి చూడగా చీమలుపట్టిన మగశిశువును చూసి ఆవేదన చెందారు. సిఐ తిరుమల్ అక్కడికి చేరుకుని హుటాహుటిన హుజురాబాద్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో పసిబాలుడు కోలుకుంటున్నాడు. ఆడ శిశువును లింగ వివక్షతతోనో, పోషించడం భారంగా భావించో పడేయడం వంటి ఘటనలు జరుగుతుంటాయి. కానీ, మగ శిశువును పడేయడం స్థానికంగా కలకలం సృష్టిస్తుంది. ఏ తల్లి కన్న బిడ్డో తెలియదు కానీ పండంటి బాబును పడేయడానికి చేతులు ఎలా వచ్చాయోనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గుట్టు చప్పుడు కాకుండా అక్రమ సంబంధంతో పుట్టిన బాబో లేక సక్రమ సంబంధంతో పుట్టి కుటుంబ కలహాలతో పడేయాల్సి వచ్చిందో తెలియదు కానీ మూట కట్టి పడేయడం చూపరుల హృదయాలను ద్రవింపజేసింది. అభం శుభం తెలియని పసికందు మూడు రోజుల క్రితం పుట్టినట్లు వైద్యులు నిర్ధారించారు. పాలుపట్టకపోవడంతో వేట్ తగ్గి వీక్ అయ్యాడని డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం పసిబాలుడికి జాండిస్ అయ్యాయని%ొ% కాలుకు, చెతికి స్వల్ప గాయాలు ఉన్నాయని చెప్పారు. కోలుకోవాలంటే వారం రోజులు పడుతుందన్నారు. ప్రస్తుతానికైతే ప్రాణాపాయం లేదని వైద్యులు స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రిలో ఏడు నెలల పాప మృతి చెందింది. డాక్టర్ నిర్లక్ష్యమే కారణమంటూ బంధువులు ఆందోళన దిగారు. ఆసుపత్రి పై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసి భీభత్సం సృష్టించారు. డాక్టర్ పై దాడికి యత్నించగా పారిపోయి ప్రాణాలు దక్కించుకున్నాడు. డాక్టర్ ను అప్పగించే వరకు కదలమని ఆసుపత్రి ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. పెద్దపల్లిలోని నల్ల పోచమ్మవాడలో నివాసం ఉండే ఖదీర్ తన ఏడు నెలల పాప అభియాకు నంజు ఉండడంతో స్థానిక శ్రీ సిద్ధార్థ పిల్లల ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించాడు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్ రాజేశ్ ఇంజెక్షన్ ఇచ్చి రెండు రోజులు వాడాలని సూచించారు. రెండు రోజులు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వెళ్ళిన వారు మళ్ళీ ఇంజెక్షన్ ఇవ్వగా అస్వస్థతకు గురయ్యింది. వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి రెపర్ చేయగా అక్కడికి వెళ్ళే సరికే పాప ప్రాణాలు కోల్పోయింది. డాక్టర్ ఇచ్చిన ఇంజక్షన్ వికటించడం వల్లే పాప ప్రాణాలు కోల్పోయిందని భావిస్తు శవంతో పెద్దపల్లి ఆసుపత్రికి చేరి ఆందోళనకు దిగారు.

# విశాఖకు మరో వందేభారత్..

విశాఖకు మరో వందేభారత్ రైలు రానుంది. సెప్టెంబర్ 15న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీన్ని ప్రారంభించనున్నారు. ఆ రోజు నుంచే ఈ రైలు అందుబాటులోకి వస్తుంది. అయితే సెప్టెంబర్ 15న ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్ నుంచి విశాఖపట్నం మధ్య నడుస్తోంది. ఆ తరువాత నుంచి దుర్గ్ (ఛత్తీస్‌గఢ్)– విశాఖపట్నం మధ్య రాకపోకలు నిర్వహిస్తోంది. గురువారం మినహా ప్రతి రోజు ఈ సర్వీస్ అందుబాటులో ఉంటుంది. అంటే వారానికి ఆరు రోజులు ఈ రైలు విశాఖపట్నం – దుర్గ్ మధ్య రాకపోకలు సాగించనుంది. ఉదయం ఆరు గంటలకు దుర్గ్‌లో బయలుదేరి రాయపూర్, లఖోలి, టిట్లాఘర్, రాయగడ, విజయనగరం మీదుగా మధ్యాహ్నం 1.55 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరిగి విశాఖపట్నం నుంచి మధ్యాహ్నం 2.55 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 10.50 గంటలకు దుర్గ్ చేరుకుంటుంది. ఈ రైలు బాధ్యతలను ఆగ్నేయ మధ్య రైల్వేలోని రాయపూర్ డివిజన్‌కు అప్పగించారు. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సాలో ఎక్కువ స్టేషన్లలో నిలిపేలా ఏపీలో తక్కువ స్టేషన్లలో ఆగేలా మార్గం ఖరారు చేయడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ రైలు ఒరిస్సాలోని రాయగడ తరువాత మధ్యలో ఏపీ చెందిన ప్రధాన స్టేషన్లు ఉన్నప్పటికీ విజయనగరంలో మాత్రమే ఆగుతోంది. ఆ తరువాత విశాఖపట్నంలోనే చివరి స్టాప్ ఉంటుంది. రెండు ప్రత్యేక రైళ్లు రద్దు.. వివిధ కారణాల వల్ల ప్రత్యేక రైళ్లు రద్దు చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ ఎస్‌డీసీఎం కే. సందీప్ తెలిపారు. అక్టోబర్ 6 నుంచి డిసెంబర్ 1 వరకు తిరుపతి నుండి బయలుదేరే తిరుపతి – శ్రీకాకుళం రోడ్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ (07440) రైలు రద్దు చేశారు. శ్రీకాకుళం రోడ్‌లో బయలుదేరే శ్రీకాకుళం రోడ్ –తిరుపతి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (07441) రైలు అక్టోబర్ 7 నుంచి డిసెంబర్ 2 వరకు రద్దు చేశారు. కేకే లైన్‌లోని బచేలి, కిరండూల్ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా కోచింగ్ రైళ్లు షార్ట్‌టర్మినేట్ చేయనున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కే. సందీప్ తెలిపారు. విశాఖపట్నం నుండి బయలుదేరే విశాఖపట్నం–కిరండూల్ ప్యాసింజర్ స్పెషల్ (08551) రైలు సెప్టెంబర్ 18 వరకు దంతెవాడలో షార్ట్ టర్మినేట్ చేయబడుతుంది. కిరండూల్–విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ (08552) రైలు సెప్టెంబర్ 13 నుండి సెప్టెంబర్ 19 వరకు

# సందీప్ ఘోష్‌పై మరిన్ని విషయాలు వెలుగులోకి..!

కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విచారణ ఎదుర్కొంటున్న మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను ఇటీవల సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సందీప్ ఘోష్ గురించి పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఒక పురుష నర్సింగ్ విద్యార్థిపై ఆయన లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. పలు మీడియా కథనాల ప్రకారం.. 2017లో ముర్షిదాబాద్ మెడికల్ కళాశాలలో ఆర్థోపెడిక్ డిపార్ట్‌మెంట్ చీఫ్



ఫిజీషియన్‌గా సందీప్ ఘోష్ పనిచేశారు. ఈ క్రమంలో హాంకాంగ్‌లోని క్వీన్ ఎలిజబెత్ (యౌ మా టీ) హాస్పిటల్‌లో నిర్వహించిన అటాచ్‌మెంట్ ప్రోగ్రామ్‌లో ఆయన పాల్గొన్నారు. ఆ సమయంలో హాంకాంగ్‌కు చెందిన ఓ పురుష నర్సింగ్ విద్యార్థిపై ఆయన లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కేసు నమోదయ్యింది. ఈ కేసుపై హాంకాంగ్ కోర్టులో విచారణను సైతం ఎదుర్కొన్నారు. అయితే ఆ కేసులో ఘోష్ నిర్దోషిగా విడుదలయినట్లు తెలుస్తోంది. ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థిపై హత్యాచారం ఘటన పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో విచారణ ఎదుర్కొన్న కాలేజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను ఆర్థిక అవకతవకలకు పాల్పడిన కేసులో సీబీఐ అరెస్టు చేసింది.

# జోడో యాత్రలు చేపట్టడానికి కారణం ఇదే..

భారతదేశంలో ప్రజాస్వామ్యం విచ్ఛిన్నమైందని కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్.. వాషింగ్టన్ డీసీలోని నేషనల్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. భారత్ జోడోయాత్ర, భారత్ జోడో న్యాయ్ యాత్రలను చేపట్టడానికి కారణాన్ని వివరించారు. దేశంలో ప్రజాస్వామ్యం విచ్ఛిన్నమైందని.. ప్రజాస్వామ్య ప్రక్రియలు పనిచేయకపోవడాన్ని తాను గ్రహించానని అన్నారు. దానికి ప్రతిస్పందనే యాత్రలు అని తెలిపారు. నేరుగా ప్రజలతో మాట్లాడానికి ఇది తప్ప వేరే మార్గం లేదని పార్టీ భావించిందన్నారు. ప్రజలగొంతుకగా మారేందుకు తాను చేసిన ప్రయత్నాల గురించి



మాట్లాడారు. దైనందిన జీవితాలను ప్రభావితం చేసే సంక్లిష్ట సమస్యలను అర్థం చేసుకోవడానికి, ముఖ్యంగా వ్యవసాయం, ఆర్థికం,పన్నులు వంటి సమస్యలు, సమాజంలోని వివిధ రంగాల వ్యక్తులతో నేరుగా నిమగ్నమవడానికి నాయకుడు అవసరమని నొక్కి చెప్పారు. “రాజకీయంగా ఇలాంటి యాత్ర చేపట్టడం చాలా అవసరం. కానీ వ్యక్తిగతంగా నేను ఎప్పట్నుంచో ఇలాంటి యాత్ర చేపట్టాలనుంకుటున్నా. నేను చిన్నప్పటి నుండి ఏదో ఒక రోజు దేశమంతా నడవాలి. ప్రజలను దగ్గర్నుంచి చూడాలి అని అనుకున్నా “అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీల మధ్య పోటీ అనేది.. భారతదేశ భవిష్యత్ కోసం భిన్నఆలోచన మధ్య జరిగే ఘర్షణే అని అన్నారు. భారత్‌లో సైద్ధాంతిక యుద్ధం జరుగుతోందన్నారు. బీజేపీతో పాటు దాని సైద్ధాంతిక మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్‌లపై మరోసారి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు దేశ ప్రజల హక్కులను కాపాడతాయని, భావప్రకటన స్వేచ్ఛకు అనుమతి ఇస్తాయని అన్నారు. కానీ బీజేపీ మాత్రం కఠినమైన కేంద్రీకృత దృష్టితో వ్యవహరిస్తుందని.. ఇది కాంగ్రెస్ పార్టీ ఆలోచనలకు భిన్నంగా ఉందని అన్నారు. ఇండియా కూటమి దిశ గురించి రాహుల్ స్పందించారు. బీజేపీ కేంద్రీకృత, నియంత్రత్వ అజెండాకు వ్యతిరేకంగా కూటమి దృష్టి భిన్నంగా ఉంటుందన్నారు.

# సూసైడ్ చేసుకుందామని వెళ్లి.. రైలు పట్టాలపై నిద్ర పోయిన యువతి!



జీవితంలో ఎదురయ్యే అవాంతరాలు, అడ్డంకులను కొందరు అలవోకగా దాటి ముందుకెళ్తుంటారు. మరికొందరికి ఆ నేర్పు ఓర్పు ఉండదు. ఏదీ అనుకున్నదే తడవుగా అయిపోదు. దేనికైనా సరైన సమయం రావాలి. దీంతో తొందరపాటు నిర్ణయాలు తీసుకుని నిండు ప్రాణాలు తీసుకుంటూ ఉంటారు కొందరు యువత. అలాంటి ఘటనే తాజాగా బీహార్‌లోని మోతిహారిలో చోటు చేసుకుంది. జీవితంపై విరక్తి చెందిన ఓ యువతి చనిపోవాలని నిర్ణయించుకుంది. అంతే.. నేరుగా రైలు పట్టాల వద్దకు చేరుకుంది. చనిపోవాలనైతే నిర్ణయించుకుంది గానీ.. ఎంతకూ చావు రావట్లేదు. అదేనండీ.. రైలు పట్టాలపైకి రాలేదు. దీంతో చాలా సేపు ఎదురు చూసింది సదరు యువతి. పాపం చివరికి.. నిద్ర ముంచుకొచ్చినట్లుంది. ఎలాగూ అక్కడే చావాలనుకుంది కాబట్టి.. నిద్రపోయినా, మేల్కొని ఉన్నా పెద్ద తేడా ఏముందిలే? అని అనుకుందేమో.. పట్టాలపై అలాగే పడుకుని ఓ కునుకేసింది. మంచి నిద్రలో ఉండగా.. ఓ రైలు అటుగా వచ్చింది. రైలులోని లోకో పైలట్ పట్టాలపై ఎవరో పడి ఉండటాన్ని గమనించాడు. అల్లంత దూరాన్నే బ్రేక్ వేశాడు. కానీ.. రైలు సరిగ్గా వచ్చి యువతికి కేవలం అరడుగు దూరంలో ఆగింది. అనంతరం రైలు దిగొచ్చి యువతి చెయ్యి పట్టి లాగాడు. అప్పుడు మెలకువ వచ్చింది సదరు యువతికి. తలపైకి వచ్చి రైలు ఆగినా.. చుట్టూ కొలాహలంగా ఉన్న నిద్రలోనే ఉండిపోయింది. లేచి కూర్చుని.. ఎదురుగా నిలిచిపోయిన రైలు, చుట్టూ జనాన్ని చూసి బిత్తరపోయింది. మోతిహారి నుంచి ముజఫర్‌పూర్‌కు వెళున్న రైలు అది. సకాలంలో లోకో పైలట్ సూసైడ్‌కు ప్రయత్నించిన యువతిని గమనించి బ్రేకులు వేసి, ఆమె ప్రాణాలను కాపాడాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ప్రాణాంతకంగా మారిన గుంత

## – మరమ్మత్తు చేయించిన ఓ బాధ్యతాయుతమైన పౌరుడు

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 12 : జగిత్యాల మండల పరిధిలోగల తిప్పన్న పేట గ్రామ శివారులో గత కొద్ది నెలలుగా వర్షాలకు ప్రాణాపాయంగా మారిన ఓ గుంతను మరమ్మతు చేయలేక ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఆ గుంతను చూసి బాధపడడమే తప్ప చేసేది ఏమీ లేక విడిచిపెట్టి పోవడంతో, కలత చెందిన ఓ బాధ్యతాయుతమైన పౌరుడు తన వంతు బాధ్యతగా నేషనల్ హైవే కావడంతో అనునిత్యం వాహనాలు అత్యంత వేగంతో ప్రయాణించే పలు సందర్భాలలో వర్షపు నీటి వరద వలన తయారైన గుంతను చూసి కలత చెంది ఆ దారిలో పోయే ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలని తాత్కాలికంగా ఆ గుంతను కంకర ఇసుక తో నింపి తన వంతు బాధ్యతను చాటుకున్నాడు. వినాయక నిమజ్జనం ముగిసిన తరువాత ఆ గుంతను శాశ్వతంగా మరమ్మత్తు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో విషయం తెలిసిన పలువురు ప్రముఖులు ప్రజలు ఆ వ్యక్తిని ప్రశంసించారు.






### మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాక్

పాకిస్థాన్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్ముకశ్మీర్ లో నియంత్రణ రేఖ వెంబడి కాల్పులు జరిపింది. సరిహద్దుల్లో భారత సైన్యంపై అకారణంగా కాల్పులు జరపడంతో భద్రతా సిబ్బంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. దీంతో, భద్రతా దళాలు కూడా ప్రతీకారం తీర్చుకున్నాయి. పాక్ సరిహద్దుల్లో కాల్పులు జరిపారు. అయితే పాకిస్థాన్ వైపు జరిగిన ప్రాణనష్టం వివరాలు తెలియాల్సి ఉంది. “బుధవారం తెల్లవారుజామున 2.35 గంటలకు నియంత్రణ రేఖ వెంబడి అఖ్నూర్ ప్రాంతంలో అనూహ్యంగా కాల్పులు జరిగాయి. దీంతో బీఎస్ఎఫ్ బలగాలు స్పందించాయి. ఎదురుకాల్పులు చేపట్టాయి. ఈ కాల్పుల్లో బీఎస్ఎఫ్ జవాన్ కు గాయులయ్యాయి.’’ అని అధికారులు తెలిపారు. కాగా.. నియంత్రణ రేఖ వెంబడి నిఘా పెంచామని వెల్లడించారు. సైనికులు అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. ఫిబ్రవరి 25, 2021న భారత్, పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించారు. అప్పట్నుంచి రెండు దేశాల మధ్య కాల్పుల ఉల్లంఘన జరగడం చాలా అరుదు. గతేడాది రామ్‌గఢ్ సెక్టార్‌లో పాకిస్థాన్ రేంజర్స్ కాల్పుల్లో ఒక బీఎస్ఎఫ్ జవాన్ మరణించాడు. ఆ తర్వాత కాల్పులు జరగడం ఇదే తొలిసారి. ఇకపోతే, సెప్టెంబరు 18 నుంచి మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి సమయంలోకాల్పుల విరమణ ఉల్లంఘన జరగడం గమనార్హం.

# సుప్రీం ఆదేశాలు బేఖాతరు



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ వైద్య కళాశాల, ఆసుపత్రికి చెందిన జూనియర్ వైద్యులు సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేశారు. ఆందోళన పథం వీడి మంగళవారం సాయంత్రం 5 గంటల్లోపు విధుల్లో చేరాలన్న సర్వోన్నత న్యాయస్థానం సూచనను పక్కనపెట్టి నిరసనలు కొనసాగించారు. “కోల్‌కతా పోలీస్ కమిషనర్, ఆరోగ్య కార్యదర్శి, హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్, వైద్య విద్య డైరెక్టర్‌లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాము. హత్యాచార బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు ఈ ఆందోళనలు కొనసాగుతూనే ఉంటాయి” అని వైద్యులు తేల్చి చెప్పారు. కోల్‌కతా హత్యాచార ఘటనపై ఇటీవల విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు.. పశ్చిమ బెంగాల్ ఆరోగ్య శాఖ సమర్పించిన నివేదికను పరిశీలించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో వైద్యుల నిరసనలతో ఇప్పటివరకు 23 మంది ప్రాణాలు కోల్పోయారని అందులో తెలిపింది. ఇదిలా ఉండగా హత్యాచార బాధితురాలికి న్యాయం కోరుతూ మంగళవాం జూనియర్ వైద్యులు స్వాస్థ్య భవన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోపక్క బెదిరింపు సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారని, ప్రజాస్వామ్య వాతావరణానికి హాని కలిగిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో బుధవారం విచారణ కమిటీ ముందు హాజరుకావాలంటూ 51 మంది వైద్యులకు ఆర్‌జీ కర్ ఆసుపత్రి నోటీసులు జారీ చేసింది. ఆ సందర్భంగా తమ సచ్ఛీలతను నిరూపించుకోవాలని సూచించింది.

# ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు భాజపా కుట్ర

ఆప్ నేత, దిల్లీ మంత్రి అతిశీ కేంద్రంలోని భాజపాను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. దిల్లీలో రాష్ట్రపతి పాలన విధించే దిశగా కాషాయ పార్టీ ప్రయత్నిస్తోందని.. తద్వారా ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర పన్నుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఆప్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కొన్ని నెలలు జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. దీంతో దిల్లీలో రాజకీయ సంక్షోభం నెలకొందంటూ ఆరోపిస్తూ.. భాజపా ఎమ్మెల్యేలు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ రాశారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆప్ ప్రవర్తించిందని.. ఆ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని కోరారు. దీన్ని పరిశీలించాలని రాష్ట్రపతి భవనం కేంద్రం హోంశాఖకు పంపినట్లు దిల్లీ ప్రతిపక్ష నేత విజేందర్ గుప్తా వెల్లడించారు. దీనిపై తాజాగా స్పందించిన అతిశీ.. భాజపా ఎమ్మెల్యేల చర్యపై మండిపడ్డారు. “ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో భాజపా ‘ఆపరేషన్ లోటస్’ను చేపడుతోంది. మహారాష్ట్ర, కర్ణాటక, మణిపుర్‌లలో దీన్ని గతంలో మనం చూశాం. స్థానిక ప్రభుత్వాలను కూల్చి అక్కడ తమ పాగా వేయడమే



కషాయ పార్టీ కర్తవ్యంగా పెట్టుకుంది. ఈ ఆపరేషన్‌ను దిల్లీలోనూ ప్రారంభించింది. కానీ, చివరికి విఫలమైంది. అందుకే.. ఇక్కడ రాష్ట్రపతి పాలన విధించి.. ఎలాగైనా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోంది” అని అతిశీ ఆరోపణలు చేశారు.

# చర్చలకు ఒకే అంటూనే.. మరోవైపు దాడులు

మిడిల్‌ఈస్ట్‌లో యుద్ధ వాతావరణం ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. ఒకవైపు చర్చలకు ఒకే అంటూనే ఇజ్రాయెల్.. హమాస్ అంతమే లక్ష్యంగా ప్రధాన నగరమైన గాజాపై దాడులు చేస్తూనే ఉంది.తాజాగా పాలస్తీనా భూభాగానికి దక్షిణాన ప్రజలు ఆశ్రయం పొందుతున్న ప్రాంతంపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేయడంతో దాదాపు 40 మంది మరణించారు, అలాగే మరో 60 మంది గాయపడ్డారని గాజా పౌర రక్షణ ఏజెన్సీ మంగళవారం తెలిపింది. యుద్ధం ప్రారంభంలో ఖాన్ యునిస్‌లోని అల్–మవాసీని సురక్షితమైన ప్రాంతంగా గుర్తించగా, యుద్ధంలో నష్టపోయిన అనేక మంది నిరాశ్రయులు అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. అక్కడ దాడులు చేయమని ప్రకటించినప్పటికీ కూడా ఇజ్రాయెల్ బాంబు దాడులు చేసిందని స్థానిక అధికారులు తెలిపారు. అయితే ఈ దాడులపై స్పందించిన ఇజ్రాయెల్ ఆ ప్రాంతంలోని హమాస్ కమాండ్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్లు పేర్కొంది.దాదాపు పదివేల మంది పాలస్తీనియన్లు అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. ఇజ్రాయెల్ సైన్యం అప్పుడప్పుడు ఆ ప్రాంతంలో, చుట్టుపక్కల దాడులను నిర్వహిస్తుందని గాజా సివిల్ డిఫెన్స్ అధికారి మహ్మద్ అల్–ముఘైర్ మంగళవారం తెలిపారు. తాజా దాడుల్లో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించాం, అయితే వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన చెప్పారు. ఎలాంటి హెచ్చరికలు లేకుండానే శిబిరాలపై దాడులు చేశారు. 20 నుండి 40 కంటే ఎక్కువ టెంట్లు పూర్తిగా దెబ్బతిన్నాయని అధికారి తెలిపారు. దాడులు జరిగిన ప్రాంతంలో మిలిటెంట్లు ఉన్నారన్న ఇజ్రాయెల్ వాదనలను “పచ్చి అబద్ధం” అని హమాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

# కెనడాలో చదువుకోవాలనుకునే భారతీయ విద్యార్థులకు బిగ్ షాక్..

కెనడాలో చదువుకోవాలనుకునే భారతీయ విద్యార్థులకు జస్టిన్ ట్రూడో ప్రభుత్వం షాకుల మీద షాకులు ఇస్తోంది.ఇప్పటికే విదేశీ విద్యార్థులకు వారానికి 40 గంటలు ఉన్న వర్క్ పర్మిట్ ను 20 గంటలకు తగ్గించిన అక్కడి ప్రభుత్వం తాజాగా భారతీయ విద్యార్థుల సంఖ్యను 50 శాతం వరకు తగ్గించే ఛాన్స్ ఉందని సమాచారం. ఈ విషయాన్ని కెనడా ఎడ్యుకేషన్ టెక్నాలజీ కంపెనీ అప్లైబోర్డ్ తాజాగా నివేదించింది. దీంతో ఆ దేశంలో చదువుకోవాలనుకునే భారతీయ విద్యార్థులకు మరింత కష్టాలు పెరిగాయి. ఈ విషయం భారత దేశ విద్యార్థులకు మరీ ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు పెద్ద షాక్ అని చెప్పాలి. ఎందుకంటే కెనడాలో చదువుకోవడానికి వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం మంది భారతీయులే. అందులోనూ ఎక్కువ భాగం తెలుగు రాష్ట్రాల విద్యార్థులే ఉంటారు.కెనడాలో పెరుగుతున్న ఇళ్ల కొరతతో పాటు, నిరుద్యోగ సమస్యను నివారించడం కోసమే కెనడా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కాగా అప్లైబోర్డ్ నివేదిక ప్రకారం,ట్రూడో ప్రభుత్వం గత ఏడాది 4,36,000 స్టడీ వీసాలు జారీచేయగా, ఈ ఏడాది వీటి సంఖ్య కేవలం 2,31,000కు పరిమితయ్యే అవకాశముంది.కాగా ఈ సంవత్సరం మొదటి అర్థభాగంలో కెనడా ప్రభుత్వం సగం వరకు స్టడీ వీసాలు తగ్గించగా రాను రాను స్టడీ వీసా పర్మిట్ల సంఖ్యను మరింత తగ్గించే అవకాశముంది.ట్రూడో ప్రభుత్వం 50 శాతం వరకు స్టడీ వీసాలు తగ్గిస్తే కేవలం కొంత మంది భారతీయ విద్యార్థులకు మాత్రమే పర్మిట్లు దొరుకుతాయి.ప్రస్తుతం కెనడాలో దాదాపు మూడున్నర లక్షల మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు.కెనడా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భారతీయ విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లేదిగా ఉందనడంలో సందేహం లేదు.

# వియత్నాంలో యాగి తుపాన్ బీభత్సం..

యాగి తుపాన్‌తో వియత్నాం విలవిలలాడుతోంది. ఈ తుపాన్ కారణంగా ఇప్పటివరకు 82 మంది ప్రాణాలు కోల్పోయినట్టు విపత్తు నిర్వహణ అధికారులు మంగళవారం వెల్లడించారు.మరో 64 మంది గల్లంతు కాగా..752 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదల కారణంగానే మరణాలు సంభవించాయని తెలిపారు. ఇళ్లు, పారిశ్రామిక కేంద్రాలు, వ్యవసాయ భూములు తీవ్రంగా దెబ్బతిన్నట్టు చెప్పారు. ఈ నెల 7న తుపాన్ ప్రారంభం కాగా భారీ వర్షాలు కురిశాయి. దీని ప్రభావం వల్ల ఉత్తర వియత్నాంలో అధికంగా వరదలు రావడంతో పాటు పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. తుపాన్ కారణంగా ఉత్తర ప్రావిన్స్ ఫుథోలోని ఎర్ర నదిపై 30 ఏళ్ల నాటి వంతెన సోమవారం కుప్పకూలగా ఎనిమిది మంది తప్పిపోయారు. నదిలో నీటి మట్టం వేగంగా పెరుగుతోందని ప్రభుత్వం తెలిపింది. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY



# ఈ రెండు లక్షణాలతో జాగ్రత్త!




కొవిడ్-19 బారినపడి ఇంట్లోనే ఉండి చికిత్స తీసుకుంటున్నప్పుడు నిరంతరం మనసులో ఆందోళన తొలుస్తూనే ఉంటుంది. జబ్బు తగ్గుతోందా, ముదురుతోందా.. తెలుసుకోవటమెలా? ఆసుపత్రికి ఎప్పుడు వెళ్లాలి? ఇలాంటి సందేహాలు పుట్టుకొస్తూనే ఉంటాయి. మరి ప్రమాదకర పరిస్థితిని గుర్తించటమెలా? ఇందుకు తేలికైన రెండు లక్షణాలు ఎంతగానో ఉపయోగపడగలవని తాజా అధ్యయనం ఒకటి సూచిస్తోంది. అవి 1. శ్వాస త్వరత్వరగా తీసుకోవటం. 2. ఆక్సిజన్ 91 శాతం కన్నా పడిపోవటం. ఇవి రెండూ ప్రాణాపాయ స్థితిని అంచనా వేయటానికి తోడ్పడే సూచికలుగా గుర్తించాలని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన డాక్టర్ నీల్ ఛటర్జీ పేర్కొంటున్నారు. కొవిడ్ తొలిదశలో ఆయాసమేమీ ఉండకపోవచ్చు. ఆక్సిజన్ శాతం తగ్గిపోయినా లక్షణాలేవీ కనిపించకపోవచ్చు. అంతమాత్రాన తక్కువ అంచనా వేయటానికి లేదు. ఆయాసం, ఛాతీలో విడవకుండా నొప్పి లేదా ఏదో నొక్కుతున్నట్టు అనిపించటం వంటి తీవ్ర లక్షణాలేవీ లేకపోయినా శ్వాస వేగం పెరగటం, రక్తంలో ఆక్సిజన్ ప్రమాదకర స్థాయికి చేరుకునే అవకాశం లేకపోలేదని నీల్ ఛటర్జీ చెబుతున్నారు.

పరిస్థితి ముదిరి చివరికి ఆసుపత్రికి వచ్చేసరికే చికిత్స ఆరంభించాల్సిన విలువైన సమయం గడిచిపోతున్నట్టు అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయని వివరిస్తున్నారు. ఆక్సిజన్ పడిపోయినవారికి బయటి నుంచి ఆక్సిజన్ ఇవ్వటం తప్పనిసరి. ఇలా ఆక్సిజన్ తీసుకుంటున్నవారిలోనే స్టిరాయిడ్ల ప్రాణరక్షణ ప్రభావాలు బాగా కనిపిస్తాయన్న సంగతిని గుర్తించాలని చెబుతున్నారు. అత్యవసరంగా ఆసుపత్రికి వస్తున్న చాలామందిలో ఆక్సిజన్ సగటున 91 శాతంగా ఉంటోందని, వీరిలో ఎంతోమందికి అప్పటికే ప్రాణరక్షణ చికిత్స ఆరంభించాల్సిన తరుణం మించిపోతోందనే విషయాన్ని ఇది పట్టి చూపుతోందంటున్నారు. కాబట్టి ఇంట్లో ఉండి కొవిడ్ చికిత్స తీసుకునేవారు.. ముఖ్యంగా వయసు మీద పడ్డవారు, ఊబకాయుల వంటి తీవ్ర ముప్పు గలవారు ఆక్సీమీటరుతో ఆక్సిజన్ మోతాదులను పరీక్షించుకోవటం చాలా ముఖ్యం. ఆక్సిజన్ శాతం 94 కన్నా తగ్గితే అప్రమత్తం కావాలి. అంతకన్నా తగ్గుతుంటే ఆసుపత్రికి వెళ్లాలి. అలాగే వేగంగా.. నిమిషానికి 23 సార్లు శ్వాస తీసుకుంటున్నా ప్రమాదకర స్థితికి చేరుకుంటున్నారని గుర్తించాలి.

# మచ్చలు మొటిమలు తగ్గే సింపుల్ టిప్స్..



అందమైన ముఖం మనిషి ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుంది. అయితే ఇంట్లో ఉన్న సహజ పదార్ధాలతోనే మన అందాన్ని మెరుగుపరచుకోవచ్చు. ముఖ్యంగా టొమాటో చర్మానికి చాలా మంచిది. ఇదో మంచి స్కిన్ టోనర్ గా పనిచేస్తుంది. రోజూ ఈ సింపుల్ టిప్స్ ని ఫాలో అయితే ఇక నిగనిగలాడే అందమైన ముఖం మీ సొంతం అవుతుంది. ఇక టొమాటో తో రోజూ ఇలా గనుక చేస్తే మీ ముఖంపై ఎలాంటి మొటిమలు, మచ్చలు రావు. అందమైన ముఖం మీ సొంతం.. మరి ఆ టిప్స్ ఏమిటో తెలుసుకోండి. క్రమం తప్పకుండా పాటించండి. ఖచ్చితంగా మంచి ఫలితాలు ఉంటాయి. ఇక టొమాటో రసం, తేనెను సమపాళ్లల్లో తీసుకొని బాగా మిక్స్ చేసి జిగురుగా ఉండే ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకోండి. ఇలా పది నిమిషాల దాకా ఉంచుకొని ఆ తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ రకంగా వారానికి రెండుసార్లు చేస్తే ముఖం కొత్త కళ సంతరించుకుంటుంది. ఇక అలాగే క్యారెట్ ను తీసుకొని దానిని బాగా ఉడికించి గుజ్జు చేసి అందులో కొంచెం పచ్చి పాలు, తేనే కలిపి ఆ మిశ్రమాన్ని ముఖ్యానికి చేతులకు రాసుకుంటే టాన్ అనేది పోయి కొత్తకళను సంతరించుకుంటారు. ఇక కొంచెం ముల్తానీ మట్టి , టొమాటో గుజ్జు , పెరుగు , దోసకాయ రసం సమపాళ్లలో కలిపి ముఖానికి రాసుకోండి. ఇక 20 నిమిషాల తర్వాత శుభ్రంగా కడుక్కోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే ముఖం నిగనిగలాడుతూ మెరుస్తూ ఉంటుంది. అలాగే మీ ముఖచర్మం జిడ్డుగా ఉంటే టొమాటో గుజ్జును రాసుకుని ఒక పదిహేను నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీళ్లతో కడుక్కుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇక పొడి చర్మం వున్న వారు టొమాటో గుజ్జుకు పెరుగు కలిపి రాసుకుని గోరు వెచ్చటి నీటితో శుభ్రం చేసుకుంటే మంచి ఫలితం తప్పకుండా కనిపిస్తుంది. ఇక ఎండవేడికి చర్మ కమిలినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. అప్పుడు టొమాటో , దోస రసాలను సమపాళ్లలో కలిపి రాసుకుంటే మంచి ఉపశమనం లభిస్తుంది. ఫలితంగా మీ చర్మం అనేది బాగా నిగనిలాడుతుంది. ఇక ముఖం మీద మచ్చలు ఉంటే టొమాటో ముక్కతో పదిహేను నిముషాలు పాటు మృదువుగా రుద్దండి. ఇక ఆ తర్వాత చల్లటి నీళ్లతో కడిగేయండి. క్రమం తప్పకుండా రోజు ఇలా చేస్తే త్వరలోనే మీకు ఫలితం కనిపిస్తుంది. ఇక చాలామందికి టొమాటో ముఖానికి రాసుకున్నప్పుడు కొంచెం దురదవంటి ఫీలింగ్ అనేది ఎక్కువగా ఉంటుంది. అది సహజంగా జరుగుతుంది. అయితే ఆ ఫీలింగ్ ఎక్కువగా ఉన్నట్లయితే వెంటనే ముఖాన్ని చల్లని నీటితో శుభ్రం చేసుకుని పెరుగు రాసుకోండి. తప్పకుండా మంచి ఫలితం ఉంటుంది.

# చలికాలంలో పాలపదార్థాలురెడ్ మీట్ తినడం తగ్గిస్తే మంచిది ఎందుకంటే..



వేసవి వేడి తగ్గింది.. ఓ వైపు వర్షాలు కురుస్తూ.. మెల్లగా చలి తరుముకొచ్చింది.. వాతావరణం వణికిస్తోంది.. రైన్ కోట్ సహా ఉన్ని దుస్తులను బయటకు తీసే సమయం ఆసన్నం అయ్యింది.. అయితే ఈ కాలంలో శరీరంపై ప్రత్యేక శ్రద్ధపెట్టాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉంది. . అంతేకాదు.. మనం తినే ఆహార విషయం లో కూడా జాగ్రత్తలు వహించాల్సి ఉంది.. ఎందుకంటే ఈ చలికాలంలో కొన్ని పదార్థాలను తినడం ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. ఈ చలికాలంలో పాలు మరియు.. ఎర్రని మాసం తినడం చాలా తగ్గిస్తే ఆరోగ్యానికి మంచిది అని చెబుతున్నారు.. ముఖ్యంగా శీతాకాలంలో రెడ్ మీట్ అసలు తినవద్దు అని.. అందులో ఉండే అధిక ప్రోటీన్లు గొంతులోని మ్యూకస్ ను పెంచుతాయని.. అందుకనే ప్రాసెస్ చేసిన మాంసం.. అధిక కొవ్వు ఉన్న మాంసం తినవద్దు అని అంటున్నారు. అంతేకాదు.. పాలు.. పాల పదార్థాల వినియోగం కూడా తగ్గించాలని చెబుతున్నారు. పాల వల్ల కఫం వస్తుంది.. లేదా కఫాన్ని మరింత అధికం చేస్తుంది.. దీని వల్ల గొంతులో గరగర మరియు అసౌకర్యం ఉంటుంది.

# పనస గింజలతో రోగనిరోధకశక్తి నిజంగా పెరుగుతుందా?

మన శరీరం ఎటువంటి హానికర బ్యాక్టీరియా లో వైరస్ ల బారిన పడకుండా ఎంతో ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా మన శరీరానికి కావలసినంత రోగనిరోధకశక్తి ఉండటం ఎంతో అవసరం. మన శరీరంలో తగినంత రోగనిరోధక శక్తి ఉన్నప్పుడే మనం అంటువ్యాధులను ఎదుర్కోగలం. అయితే రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తిని మెరుగు పరుచుకోవచ్చు. అయితే మన శరీరంలో రోగనిరోధక శక్తిని మెరుగు పరుచుకోవడానికి ఉత్తమమైన ఆహార పదార్థాలలో పనసపండు గింజలు ఒకటని చెప్పవచ్చు. సాధారణంగా కొన్ని కాలాలలో మాత్రమే లభించే పనసపండును తినడానికి చాలా మంది ఇష్టత చూపుతుంటారు. చాలామంది చిన్నప్పుడు పనస పండ్లు తిని వాటి విత్తనాలను నిప్పులపై కాల్చుకొని తినే ఉంటాము. అయితే ఆ గింజలలో ఎన్నో పోషక పదార్థాలు దాగి ఉన్నాయి. పనస పండు గింజలలో ఎక్కువ భాగం ప్రోటీన్స్, మినరల్స్ పుష్కలంగా లభిస్తాయి. ఈ గింజలు విటమిన్ సి, ఏ విరివిగా ఉంటాయి. పనస పండు గింజలలో లభించే విటమిన్ సి మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుంది. అదే విధంగా క్యాన్సర్ వంటి వ్యాధులను ఎదుర్కొనే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఈ గింజలు అధికంగా ఉన్నాయి. పనస పండ్లు పొటాషియం మెగ్నీషియం ఫైబర్ గుణాలు అధికంగా ఉండటం వల్ల ఇవి మన శరీరంలో రక్తాన్ని అభివృద్ధి చేయడానికి జీర్ణక్రియ సమస్యలను తొలగించడానికి కీలక పాత్ర పోషిస్తాయి. ఎన్నో పోషక విలువలు కలిగిన ఈ పనసగింజలను కూర చేసుకొని తినవచ్చు. లేదా వీటిని స్నాక్స్ లాగా ఉప్పు కారం చల్లుకొని తీసుకోవచ్చు. ఈ గింజలలో జింక్



అధికభాగం ఉండటంవల్ల మన శరీరంలోని కణజాలాలను బలోపేతం చేయడానికి దోహదపడుతుంది. అందుకోసమే మన శరీరంలో రోగ నిరోధక శక్తి మెరుగుపడి జీవక్రియలు సక్రమంగా జరగడానికి పనస గింజలు కీలక పాత్ర పోషిస్తాయి.

# పరగడుపున కలబంద గుజ్జు తింటేఊహించని లాభాలు ఎన్నో?



ఇటీవల కాలంలో కలబంద చాలా ప్రాచుర్యం పొందింది. కలబందలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. చర్మ సమస్యలు తగ్గించడమే కాకుండా చర్మం కాంతివంతంగా మెరిసేలా చేస్తుంది. అందువల్ల కలబందను బ్యూటీ ప్రొడక్ట్స్ లో ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అయితే కలబందలో ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలానే ఉన్నాయి. ప్రతిరోజు ఉదయం పరగడుపున ఒక స్పూన్ కలబంద గుజ్జును తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. డయాబెటిస్ తో బాధపడేవారు ఉదయం పరగడుపున కలబంద గుజ్జును తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ ను తొలగించి గుండె సమస్యలు లేకుండా చేస్తుంది. అలాగే అధిక బరువు సమస్యను తగ్గిస్తుంది. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో శరీరంలో తగినంత రోగ నిరోధక శక్తి ఉండాల్సిన అవసరం ఉంది. గ్యాస్ ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కలబంద గుజ్జు తీసుకుంటే మంచి ఫలితాన్ని పొందుతారు. చూశారుగా మీరు కూడా ఇప్పటి నుంచి కలబంద గుజ్జును తీసుకోవడం ప్రారంభించండి.

# బరువు తగ్గుతారు

ఒక చెంచా కలబంద రసాన్ని, ఒక చెంచా అల్లం రసాన్ని, ఒక కప్పు వేడి నీటిలో కలిపి తక్కువ మంట వద్ద వేడి చేయాలి. ఇలా తయారు చేసిన మిశ్రమం బరువును తగ్గించటంలో అద్భుతంగా పని చేస్తుంది.

ఈ మిశ్రమం తాగటం వలన జీర్ణకోశవ్యాధులను నివారించవచ్చు. అధిక బరువుతో బాధపడే వారు కలబంద రసాన్ని ప్రతి రోజు క్రమం తప్పకుండా తీసుకొంటే శరీర అవయవాల చుట్టు ఉండే కొవ్వును కలబందలో ఉండే ఫైటోస్టెరోల్స్ కొవ్వును పూర్తిగా తగ్గించి వేస్తాయి. అంతేకాదు జుట్టు రాలడం చిట్లడం వలన జుట్టు పెరగడం ఆగి పోతుంది. అందువలన కలబంద పేస్టును 15 రోజులకు ఒకసారి తలకు పెట్టుకోవడం వలన ఈ సమస్యను అరికట్టవచ్చు. ముఖం మీద మొటిమల సమస్యతో బాధపడేవారు కలబంద గుజ్జును మొటిమలపై రాసి 20 నిముషముల తర్వాత చల్లని నీటితో కడిగివేయాలి. ఇలా చేయడం వల్ల మొటిమల సమస్య తగ్గుముఖం పడుతుంది.

# ఆ అకౌంట్‌లో తన ఎత్తు, బరువు, రేటు..



"నిత్యా, ఈ సెమిస్టర్‌లో కూడా నువ్వే ఫస్ట్, కంగ్రాట్స్!' అంటూ వస్తూనే స్నేహితురాలిని అభినందించింది ఐషు. 'థాంక్స్' అంటూ నవ్వింది నిత్య. ఇద్దరూ క్లాసులోకి వెళ్లారు. క్లాస్‌మేట్స్ అందరూ నిత్యను అభినందనలతో ముంచెత్తారు. నిత్య, ఐషు (ఇద్దరి పేర్లు మార్చడమైంది) బీటెక్ సెకండియర్ చదువుతున్నారు. అందరితో కలివిడిగా ఉండే నిత్య అంటే క్లాసులో అందరికీ అభిమానం. క్లాస్ అయిపోగానే నిత్య, ఐషులు తమ క్లాస్‌మేట్ రఘుతో కలిసి పార్టీకి బయటకెళ్లారు.

మరుసటి రోజు కాలేజీకి వచ్చింది నిత్య. అందరూ తనను అదోలా చూస్తుండటం గమనించింది. ఎవరూ మునుపటిలా పలకరించట్లేదు. తను పలకరించినా ముభావంగానే ఉన్నారు. పక్కసీటులో ఉండే క్లాస్‌మేట్ ప్రవర్తన కొత్తగా అనిపించడంతో 'ఏమైందంటూ' దబాయించింది నిత్య. తన ఫోన్ చూపుతూ, అందులో వచ్చిన మెసేజ్‌లు చూపించింది క్లాస్‌మేట్. అవన్నీ నిత్యకు సంబంధించినవే. తన పేరుతో ఉన్న అకౌంట్‌లో తన ఎత్తు, బరువు, రేటు .. అంటూ ఏవేవో వివరాలు.. చదివిన నిత్య షాకైంది. అంతే కాదు ఫొటోలు కూడా అసభ్యంగా ఉన్నాయి. తన గురించి ఇంత చెత్తగా అదీ తన అకౌంట్ నుంచి ఎవరు పోస్ట్ చేశారో అర్థం కాలేదు నిత్యకు. క్లాసులో చుట్టూ చూసిన నిత్యకు అవమానంతో అక్కడే భూమిలోకి వెళ్లిపోతే బాగుండనిపించింది. వెంటనే క్లాస్ నుంచి ఇంటికి వచ్చేసింది. విషయం తెలిసి వెంటనే నిత్యకు ఫోన్ చేసింది ఐషు. తనకేమీ తెలియదని చెబుతూనే, ఆ రోజంతా ఏడుస్తూనే ఉంది నిత్య. కూతురి పరిస్థితి చూసిన తల్లితండ్రులు తల్లడిల్లిపోయారు. కూతురు భవిష్యత్తును దెబ్బతీయాలనుకున్న వారిపై చర్య తీసుకోవాలంటూ పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి కేసు ఫైల్ చేశారు.

నిపుణుల సాయంతో ఆ ఫ్రాడ్ ఎవరో కనిపెట్టారు పోలీసులు. నిత్య పేరుతో చెత్త కామెంట్లు, ఫొటోలు అప్‌లోడ్ చేసింది ఎవరో కాదు నిత్య క్లాస్‌మేట్ రఘు అని తెలిసి ఆశ్చర్యపోయారు. రఘుని అరెస్ట్ చేశారు పోలీసులు. తనంటే ప్రత్యేక అభిమానం చూపే రఘు ఇంత దారుణానికి పాల్పడ్డాడంటే నిత్యకు నమ్మబుద్ధి కావడం లేదు. ఇదే విషయం పోలీసులకు చెప్పింది నిత్య. ఎప్పుడూ కలిసి ఉండే రఘు, నిత్య, ఐషులను విడివిడిగా ప్రశ్నించిన పోలీసులకు ఓ కొత్త విషయం అర్థమైంది. నిత్య మీద అసూయతో రగిలిపోయే ఐషు ఈ పని చేసిందని తెలుసుకున్నారు. రఘు ఫోన్‌ని వాడేది ఐషు. ఫ్రెండ్ కదా అని రఘు అడ్డు చెప్పేవాడు కాదు. రఘు తనను కాకుండా నిత్యను అభిమానిస్తున్నాడని, అన్నింటా తనే ముందుంటుందన్న అసూయ ఐషులో పెరిగిపోయింది. రఘు ఫోన్ నుంచి నిత్య పేరు మీద ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి, నిత్య గురించి చెడుగా కామెంట్ చేయడం మొదలుపెట్టింది. విషయం తెలిసి నిత్య-ఐషుల స్నేహం చెడిపోయింది. రఘు జీవితం ఇబ్బందుల్లో పడింది. టెక్నికల్‌గా ఐషు మీద యాక్షన్ తీసుకోలేమని, ఇలాంటి స్నేహితులకు దూరంగా ఉండమని పోలీసులు నిత్యకు హితవు చెప్పారు. అసూయను దరిచేర్చుకుంటే అది ద్వేషంగా మారి పతనం వైపుగా అడుగులు వేయిస్తుందనడానికి ఈ స్నేహితుల కథే ఉదాహరణ. స్నేహితులే కదా అని తమ ఫోన్ పాస్‌వర్డ్ వివరాలతో సహా చెప్పేసుకుని, అనుకోని పరిణామాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారిని ఇటీవల చూస్తున్నాం. ఆల్రెడీ మన ఫ్రెండ్ లిస్ట్‌లో ఉన్నవారి నుంచి మళ్లీ రిక్వెస్ట్ ఎందుకు వస్తుంది..? అనేది గుర్తించాలి. తమ ఫ్రెండ్స్‌ని అలెర్ట్ చేయాలి. తెలియని వారు పంపిన ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను యాక్సెప్ట్ చేయకూడదు. చాలా మంది ఎంత మంది ఫ్రెండ్స్, ఫాలోవర్స్ ఉంటే అంత గొప్ప అనుకుంటారు. వీటిల్లో హనీ ట్రాప్‌లో ఇరుక్కున్న అమ్మాయిలు కూడా ఉన్నారు. ఫేక్ అని తెలియగానే ఆ సదరు అకౌంట్‌ని బ్లాక్ చేస్తే మంచిది. ఇటీవల ఫేక్ అకౌంట్స్ బారిన పడి మోసపోతున్నవారి సంఖ్య పెరుగుతోంది. యువతలో డేటింగ్ సైట్స్ వాడే వారి సంఖ్య ఎక్కువ. ఈ సైట్లలో 50 శాతం ఫేక్ ప్రొఫైల్స్ ఉంటాయి. వాళ్ల స్నేహం మాయ గురించి మోసపోయాక కానీ తెలియదు. నిజానికి సోషల్‌మీడియాలో ఫేక్ ప్రొఫైల్ చూస్తేనే అర్థమైపోతుంది. అకౌంట్ ఇటీవల క్రియేట్ అయ్యి ఉండి, అందులో పూర్తి వివరాలు లేకుండా ఉంటే అనుమానించాలి. యూజర్‌నేమ్‌లో ఫస్ట్, లాస్ట్ నేమ్ అంటూ ఉండదు. ఆ అకౌంట్‌కి ఫాలోవర్లు ఉండరు. ఉన్నా.. వారే సృష్టించిన ఫేక్ ఐడీల జాబితాయే ఉంటుంది. వారి ఫ్రెండ్స్ లిస్ట్ చూస్తే వింత పేర్లు, స్టాక్ ఫొటోస్ పెట్టినవి ఉంటాయి. వాళ్ల కామెంట్స్ లిస్ట్‌లో సేమ్ కామెంట్స్ ఉంటాయి. ఫేక్ అకౌంట్స్‌కి ఒకే ఒక్క ఫొటో ఉంటుంది. ఆ ఫొటో కూడా ఎక్కడ నుంచి తీశారో గూగుల్ ఇమేజ్ టూల్ ద్వారా తెలుసుకోవచ్చు. వీటిని బట్టి అకౌంట్ ఫేక్ అని గుర్తించాలి. ఇలా గుర్తించినప్పుడు కంప్లైంట్ చేయాలి. మన ప్రొఫైల్ కూడా లాక్ చేసుకోవాలి. మనం తీసుకునే జాగ్రత్తలే సైబర్ నేరాలకు అడ్డుకట్ట.

# ఆషాఢంలో గోరింటాకు ఎందుకు పెట్టుకుంటారో తెలుసా?



భారత సంప్రదాయాలు ఆచారాలు ఎంతో గొప్పవి అని చెబుతూ ఉంటారు పెద్దలు. ఎందుకంటే భారత ఆచారాల వెనుక ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా దాగి ఉంటాయి. ఈ విషయాలను ఇప్పటికే ఎంతో మంది శాస్త్రవేత్తలు కూడా తెలిపారు. ముఖ్యంగా చీపురు పట్టి వాకిలి ఊడవడం దగ్గర్నుంచి ఇక పేడతో కళ్లాపి చల్లడం వరకు అన్నీ కూడా మనిషిని ఆరోగ్యంగా ఉంచడానికి అన్న విషయం ఇప్పటికే ఎంతో మంది నిపుణులు తెలిపారు. భారత సంప్రదాయాలు ఆచారాల ప్రకారం.. కాలానుగుణంగా చేసే కొన్ని రకాల పనుల వల్ల జరిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పటికి కూడా చాలా మందికి తెలియదు. సాధారణంగా అయితే ఆషాఢ మాసంలో ప్రతి ఒక్కరు గోరింటాకు పెట్టుకుంటారు. అయితే ఎంత ఇష్టం లేకపోయినప్పటికీ ఆషాడమాసంలో తప్పనిసరిగా ఆడపిల్లలు గోరింటాకు పెట్టుకోవాలని అటు పెద్దలు సూచిస్తూ ఉంటారు. ఇలా గోరింటాకు పెట్టుకోవడం అనే ఆచారం ఎన్నో ఏళ్ల నుంచి కొనసాగుతూ వస్తోంది. గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఎంతో మంచి జరుగుతుంది అని చెబుతూ ఉంటారు పెద్దలు. ఒకప్పటి పెద్దల కైతే తెలుసు.. కానీ నేటి జనరేషన్ పిల్లలకు మాత్రం ఆషాఢంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి అనే విషయం మాత్రం చాలామందికి తెలియదు. అయితే ఆషాఢంలో గోరింటాకు పెట్టుకోవడం వెనుక ఒక ఆరోగ్య ప్రయోజనం ఉంది అని అంటున్నారు నిపుణులు. ఆషాడం వచ్చింది అంటే అటు వర్ష ఋతువు ప్రారంభమవుతుంది. ఆషాడం ముందు నుంచి వర్షాలు కురుస్తూ ఉంటాయ్. దీంతో అప్పటివరకు వేడిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లబడి పోతూ ఉంటుంది. గ్రీష్మరుతువు తో వేడి గా మారిన మన శరీరం.. వర్ష ఋతువు ప్రారంభం అయినప్పటికీ కూడా అదే వేడితో ఉంటుందట. ఈ క్రమంలోనే ఆషాడంలో ఇక గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరం వేడి తగ్గి శరీరం చల్లబడుతుంది అని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు గోరింటాకు రోగ నిరోధక శక్తిని పెంచడానికి కూడా ఎంతో ఉపయోగ పడుతుందని చెబుతున్నారు నిపుణులు.